నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

ఆళ్లపల్లి, దుమ్ముగూడెం, మణుగూరు టౌన్, అశ్వారావుపేట రూరల్, కొత్తగూడెం క్రైమ్, ఇల్లందు రూరల్,,బూర్గంపాడు...

నోట్ : అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com

18వ వసంతంలోకి...






మంగళవారం 18, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు


- అధికారుల నిర్లక్ష్యమా...?
- అమాయక ప్రజల అయోమయమా..?

# స్థలం ఒకరిది...! పట్టా మరొకరిది...!



భద్రాద్రికొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్ )- కొత్తగూడెం ప్రాంతంలో 76 జీఓ కొందరి జీవితంలో వెలుగు నింపితే, మరికొందరి జీవితాలని అఘాతంలోకి నెట్టివేశాయి అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బడుగు, బలహీన వర్గాల నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయడం కోసం ఈ జీవో ద్వారా సుస్థిర స్థానాన్ని, స్థలాన్ని వారికి చెందే విధంగా వ్యూహాత్మకంగా వ్యవహరించినప్పటికీ కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరి వలన తాము నివసిస్తున్న ఇంటిపై పూర్తి హక్కులు కలిగి ఉన్నప్పటికీ, ఎవరో తాము ఉంటున్న ఇంటికి యజమానులము మేమే అంటూ దరఖాస్తులు చేసుకోవడం, చేసుకున్న వారి గురించి సమగ్ర సర్వే చేయకుండా వారే ఇంటికి యజమానులుగా భావించి పట్టాను అమలుపరిచి అందించడం కళ్ళకు గంతలు కట్టుకున్న అధికారుల చర్యలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం కొత్తగూడెంలో ఇదే తరహా మోసాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తున్నాయి.

2లో



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలి

## బీసీ కుల సంఘాల ఐక్యవేదికలో తీర్మానం

ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు తమ సత్తా చాటే మంచి తరుణం వచ్చిందని రిటైర్డ్ ఐ ఎ ఎస్,మేధావులు సంఘం చేర్మెన్ చిరంజీవులు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని మమత హాస్పిటల్ రోడ్డు నందు సివిఆర్ ఫంక్షన్ హాల్ లో బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం ఆర్ జె సి కృష్ణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చిరంజీవులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి మరియు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం స్టేట్ కన్వీనర్ హాజరైనారు మీరు మాట్లాడుతూ తాను 1931 జన గణనను తెప్పించుకొని అధ్యయనం చేసి ఏ జనాభా ఎంత శాతం ఉందో అధ్యయనం చేశారని తెలియజేశారు.

2లో



4లో

# విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్



4లో

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో

# పూజలు కలకలం

భయాందోళనకు గురైన విద్యార్థులు తల్లిదండ్రులు

ఆకతాయిల పనే అంటున్న గ్రామస్తులు





# లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్..

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ : లంబాడీలకు కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని సంబంధం ఉందని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. లంబాడీల జీవితాలలో మార్పు తీసుకురావడానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని అన్నారు. అహింసా మార్గాన్ని ఎంచుకొని ఆయన చేసిన బోధనలు నేటికీ అనుసరణీయమన్నారు సేవాలాల్ మహారాజ్ చూపిన మద్యపానం నిషేధం ధూమపానం నిషేధం సూక్తులు నేటికీ ఆదర్శం ఏమన్నారు.

4లో

# స్థలం ఒకరిది...! పట్టా మరొకరిది...!

మొదటి పేజీ తరువాయి

తాము దరఖాస్తు చేసిన ఇప్పటికీ పట్టాలు రాలేదని కొందరు బాధపడుతుంటే, తాము నివసిస్తున్న ఇంటికి వేరొకరి పేరున పట్టాను ఇవ్వడం అయోమయానికి గురిచేస్తున్నాయి. నిండా మోసపోయామని తెలిశాక ఏం చేయాలో తెలియని పరిస్థితిలో బాధితులు సమీప పోలీస్ స్టేషన్లను ఆశ్రయించడం ఆనవాయితీగా అయిపోయింది. ఏం చేయలేక ఏ అధికారిని సంప్రదించాలో తెలియక తమని ఈ దుస్థితికి తీసుకువచ్చిన ప్రభుత్వ అధికారులపై కోపంతో రగిలి పోతున్నారు. ఇలాంటి సంఘటనలు గూడెంలో కోకొల్లలుగా ఉన్నాయి.కొత్తగూడెం పట్టణంలో జరిగే కబ్జాలపై,అక్రమార్కులపై " సూర్య ' లో మీ ముందుకు....

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటాలి

మొదటి పేజీ తరువాయి





ఇటీవల జరిగిన రాష్ట్రంలోని జనగణన బీసీల జనాభాను తగ్గించి ఓసీల జనాభాను పెంచినట్లుగా తెలియజేశారు 8 శాతం ఉండవలసిన ఓసి జనాభా 13 శాతానికి పెంచి 56% ఉండాల్సిన బీసీ జనాభాను 46 శాతానికి తగ్గించినట్లుగా వివరించారు రిజర్వేషన్లను పరిరక్షించు కొనుటకు చేసినటువంటి చర్యగా వివరించారు బిసి ఉద్యమం ఉధృతమంగా నడుస్తున్నప్పటికీ బీసీ జనగణలలో ఉద్దేశ పూర్వకం గానే వారికి అనుకూలంగా సంఖ్యను సూచించినట్లు వివరించారు కావున బీసీ లందరూ ఏకమై హక్కుల సాధనలో రాజీలేని పోరాటం చేయాలని సూచించారు ప్రస్తుతము జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించి ఆత్మగౌరవాన్ని చాటు వలసినదిగా తెలియజేశారు నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పూల రవీందర్ గారు విద్యా వ్యవస్థ పైన పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి మరియు సామాజిక వర్గాలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా తప్పనిసరిగా బీసీలంత ఏకమై గెలిపించవలసినదిగా మిగిలిన బీసీ అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయవలసిందిగా తెలియజేశారు ప్రాధాన్యత క్రమంలో బీసీ అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయాలని ఆయన సూచించారు..ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, బొమ్మా రాజేశ్వర్ రావు, కత్తి నెహ్రూగౌడ్, పసుపులేటి నరసరయ్య, మాజీ ఎంపీ డిఓ పద్మ, డాక్టర్ కేవి కృష్ణారావు, షేక్ షకినా,సోమరాజ్, రాంబాబు, మాటేటి కిరణ్, పెళ్లూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంకత ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు..





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) :** మండల పరిధిలోని మల్కారం గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ మండల నాయకులు, పామ్ ఆయిల్ రైతు సంఘం నాయకుడు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉవమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి ఉద్యమ నాయకుడు కేసీఆర్ కు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బీ ఆర్ఎస్ నాయకులు అంకత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ ప్రజల గౌరవాన్ని నిలబెట్టే క్రమంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్షలు చేపట్టి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన మహా నాయకుడు కేసీఆర్ అని అన్నారు రైతులకు ఎనలేని సేవలు అందించిన రైతు బాంధవుడు, ప్రతి ఇంటికి త్రాగునీరునందించి అపర భగీరథుడు గా పేరు గడించిన మహా నాయకుడు కేసీఆర్ మరో మారు ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే దిశలో ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్





మొదటి పేజీ తరువాయి



సేవాలాల్ మహారాజు గుడి నిర్మించేందుకు అలాగే సేవాలాల్ కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ప్రభుత్వం కోటిన్నర రూపాయలు నిధులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నిధులతో ప్రభుత్వం అధికారిక భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. వచ్చే జయంతి నాటికి గుడి నిర్మాణం పూర్తి కావాలని అందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాడు దేశంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు. అందువల్లే ఇందిరాగాంధీ రూపాన్ని బంజారా లు గుండెల్లో దాచుకుంటారని తెలిపారు. బంజారాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని గుర్తు చేశారు. పాలేరు నియోజకవర్గం లో లంబాడీల నిబద్ధత తనకు తెలుసని అన్నారు. తన గెలుపులో లంబాడీల పాత్ర అమోఘం అన్నారు. కనీవిని ఎరుగని రీతిలో మెజార్టీ సాధించి పెట్టిన లంబాడా ప్రజల ను ఎప్పటికీ మర్చిపోనున్నారు. ఈ సందర్భంగా బంజారా కళాకారులు అలరించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బంజారా నాయకులు, ధరావత్ రామ్మూర్తి నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, మంగీలాల్ నాయక్, ధరావత్ నరేష్ నాయక్, రవి నాయక్, సురేష్ నాయక్, బద్రు నాయక్, బాసు నాయక్, రామకోటి నాయక్, రమేష్ నాయక్, వినోద నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి మండల బంజారా ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సమావేశంలో పాల్గొన్న భద్రాద్రి అధ్యక్షుడు నరసింహారావు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి రాష్ట్ర సమావేశం సోమవారం హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లాడి నరసింహారావు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షులు అజయ్ సింగ్ యాదవ్, ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ లను కలిసారు. రాష్ట్రంలో చేపట్టిన బీసీ కులగణన, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించారు.రాహుల్ గాంధీ ఆశయాన్ని రాష్ట్రంలో అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు అల్లాడి నరసింహారావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల ఓబిసి అధ్యక్షుడు గోపు రామకృష్ణ, కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షుడు అమరగాని జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మాజీ మంత్రి వనమా పూజలు





## వనమా దంపతులు ప్రత్యేక పూజలు

## ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూజారులు

**కొత్తగూడెం సూర్య, ( మేజర్ న్యూస్)–** పాల్వంచలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలోని శివాలయంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వనమా దంపతులకు పెద్దమ్మ తల్లి ఆలయ పూజారులు మర్యాదలతో స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం వనమా మాట్లాడుతూ ముల్లోకాలకు అధిపతిగా ఉన్న శివుని ఆలయాన్ని పాల్వంచలోని జగన్నాధపురం లో గల పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శివాలయాన్ని ఏర్పాటు చేయటం హర్షినియమన్నారు. శివపార్వతులకు వనమా ఆయన సతీమణి పద్మావతి లు పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ఆ దంపతులిరువురు శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారి లేచిన తీర్థప్రసాదాలు అందు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 18, ఫిబ్రవరి 2025

# తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి

**ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి**

**గిరిజన సంఘం-వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎఫ్‌డిఓ కార్యాలయంఎదుట ధర్నా..**





**ఎఫ్‌డిఓ సుజాత కు వినతి పత్రం అందజేత**

**గిరిజనులకు, పేదలకు తునికాకు సేకరణ వేసవి పంట**

**తునికాకు పనులు ప్రారంభించకుంటే ఏజెన్సీని దిగ్బంధిస్తాం**

**మచ్చ వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్యల హెచ్చరిక**

**భద్రాచలం, సూర్య(మేజర్ న్యూస్)–** తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని, తునికాకు ప్రూనింగ్ పనులను ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎఫ్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎఫ్డిఓ సుజాతకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్యలు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు, నిరుపేదలకు, తునికాకు సేకరణ రెండవ పంటగా వేసవి పంటగా ఉపాధి కల్పిస్తోందని అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుందని, ఇప్పటికే తునికాకు టెండర్లు పూర్తిచేసి ప్రూనింగ్ పనులు ప్రారంభించాల్సి ఉండగా నేటికీ టెండర్లు కూడా పిలవకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తోపాటు రాష్ట్రస్థాయిలో అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం తునికాకు ప్రక్రియను ప్రారంభించడంలో మీన మీసాలు లెక్క పెడుతోందని విమర్శించారు. ఏజెన్సీలో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు తునికాకు సమస్య పై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని అన్నారు.తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించి తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించక పోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏజెన్సీ వ్యాప్తంగా దిగ్బంధనం కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, గిరిన సంఘం బాధ్యులు రామ్మూర్తి, ఆదయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నేత రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్ ) పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం యందు సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.అనంతరం భద్రాచలం పట్టణము బ్రిడ్జి సెంటర్ వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి పార్కులో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.శాంతినగర్ కాలనీలో ఉన్నటువంటి బ్రేస్ వికలాంగుల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని రావులపల్లి అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు సంతోషంగా అభివృద్ధి బాటలో నడిచారని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా జీవించారని ఆయన కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు కెసిఆర్ పాలనకు తేడా ప్రజలు గుర్తించారని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రజా వ్యతిరే పాలన సాగుతుందని, రాష్ట్ర ప్రజలు మరోసారి కెసిఆర్‌ని ముఖ్యమంత్రి చేయడానికి ఇష్టపడుతున్నారని, కాంగ్రెస్ పాలన గుర్తించిన ప్రజలు రేవంత్ రెడ్డి సర్కారుని వ్యతిరేకిస్తు కెసిఆర్ పాలన కావాలని కోరుతున్నారని అన్నారు.టిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో ప్రజా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ పని చేశాడని అందుకే ఇష్టమైన నాయకుడిగా కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచి పోయాడన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్,కోలా రాజు, సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మీ, ప్రియాంక, స్రవంతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఆనందోత్సవాల నడుమ 70 కేజీల భారీ కట్**

**రక్తదానం, మొక్క నాటిన పార్టీ శ్రేణులు**





**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదినవేడుకలను ఇల్లందు పట్టణ,మండల కార్యకర్తలు ఘనంగా జరుపుకొన్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ అయితా కాంప్లెక్స్‌లో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్‌ల ఆధ్వర్యంలో 70 కేజీల భారీ కేక్ కట్ చేసి కేసీఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తల సేమియా బాధితుల కొరకు రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ ఆవరణలో ఆటో యూనియన్ వారితో కలిసి మొక్కను నాటి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం14సంవత్సరాలు తెలంగాణ కోసం ఉద్యమాన్ని నడిపించి చివరకు చావు నోట్లో తల పెట్టి తెలంగాణ వచ్చుడు లేకపోతే సచ్చుడు అనే నినాదంతో మొక్కవోని దీక్షతో ఉద్యమ సెగ రాష్ట్రమంతా పుట్టించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప పోరాటయోధుడు కేసీఆర్ అని అన్నారు.అదేవిదంగా తెలంగాణ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను, అంతేకాకుండా రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ అంటే దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ దన్నారు.కాబట్టి మల్లి కేసీఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావాలని ,ఆయురారోగ్యాలతో నిండూ నూరెండ్లు చల్లగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, మాజి కౌన్సిలర్ జే కే శ్రీనివాస్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, నబీ, పరుచూరి, జి.రాజేష్, నెమలి ధనలక్ష్మి, రేణుకా, కొక్కు సరిత, తార, ఛీమల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం





**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) :** మండలపరిధిలోని నెల్లిపాక బంజర గ్రామంలో స్వయంభుజ వెలసిన శ్రీదేవి సమేత అభినవ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి శ్రీ అభినవ వెంకటేశ్వర స్వామి వారి తీరుకల్యాణ మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పోషం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ దంపతులు



**ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)–** ఇల్లందు మండల భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు దేరంగుల పోశం పెద్ద కుమారుడు దేరంగుల శివ సాయి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ దంపతులతో పాటు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఇప్పుడు అండగా ఉంటామని అన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు వెల్ఫేర్ పాఠశాలలు వెంటనే ఆపార్ నమోదు చేయాలి

**జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** అపార్ నమోదు పరిశీలనకు సంబంధించి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, నాగరాజ శేఖర్ ఇల్లందు మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు వెల్ఫేర్ పాఠశాలలను సోమవారం సందర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల వారీగా రివ్యూ నిర్వహించారు. అపార్ నమోదు లో ఉన్న సందేహాలను నివృత్తి చేసి, వెంటనే అన్ని పాఠశాలల్లో అపార్ నమోదు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మండల విద్యాధికారి టివిఆర్ఎన్ స్వామి,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్, సీసీఓ, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విదేశీ పర్యటనకు వెళుతున్న సందర్భంగా ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి లక్ష్మక్క సోమవారం మర్యాదపూర్వకంగా పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాసరావు,మండల రాము,బోళ్ళ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు పరిష్కారం చూపండి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

### ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్





**పాల్వంచ, సూర్య(మేజర్‌న్యూస్)–** పాల్వంచ ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం, పాఠశాలల్లో చేపడుతున్న విద్యుకరణ పనులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11 మరుగుదొడ్ల మరమ్మత్తులు పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి మిగతా మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు బట్టలు ఆరబట్టేందుకు గాను ఏర్పాటుచేసిన పైప్ ఫిట్టింగ్, తాడు పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా ఇదే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన బెడ్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని బెడ్లు అందుబాటులోకి వచ్చినవి,ఇంకా ఎన్ని రావలసి ఉన్నది అని ఆరా తీశారు. విద్యార్థుల అందరికీ సరిపడా బెడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చేపడుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ప్రధానోపాధ్యాయుడు బద్రు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టిఎస్ టిటిఎఫ్ ఆధ్వర్యంలో సేవాలాల్ జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు

### విజేతలకు బహుమతులు అందజేత



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్)–** బంజారా ప్రజల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్(టిఎస్ టిటిఎఫ్ )ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జూలూరుపాడు, పడమట నర్సాపురం, పాపకొల్లు, కాకర్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచనలో ప్రతిభ కనబరచిన విజేతలకు బహుమతి అందజేసారు. టిఎస్ టిటిఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు జి సీతారాం నాయక్, ధరవత్ హనుమా జాదవ్ లు మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను అందరికీ తెలియజేయాలనే సంకల్పంతొ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను వ్యాసరచన పోటీగా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థి దశలోనే నాటి మహనీయులు త్యాగాలు, పోరాటాలపై అవగాహన కలిగి ఉండేందుకు ఈ వ్యాసరచన పోటీలు దొహదపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చే విధంగా చూడాలని వారు కోరారు. టిఎస్ టిటిఎఫ్ జూలూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పేట లక్ష్మీ నరసయ్య, టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బానోత్ శ్రీను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బి నేతాజీ, జూలూరుపాడు మండల మహిళా అధ్యక్షురాలు స్వరూప, లలిత,బిక్షం,శ్రీనివాస రావు, గురుమూర్తి, కృష్ణ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూజలు కలకలం

### భయాందోళనకు గురైన విద్యార్థులు తల్లిదండ్రులు

### ఆకతాయిల పనే అంటున్న గ్రామస్తులు





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని బాలకుంట గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలలో పూజలు జరిగినట్లు ఆనవాళ్లు కల్పించడంతో గ్రామంలో కలకలం రేగింది. సోమవారం ఉదయం పాఠశాల వచ్చిన విద్యార్థులకు పాఠశాల వరండాలో ముగ్గు వేసి, అందులో పసుపు, కుంకుమ, నిమ్మకాయ, పూలు, ఉండటంతో విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. దీంతో పాఠశాలకు వచ్చిన విద్యార్థులందరూ వెను తిరిగి తమ ఇళ్లకు వెళ్లి జరిగిన విషయం తల్లిదండ్రులు చెప్పడంతో వెంటనే తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని అక్కడున్న పసుపు, కుంకుమ నిమ్మకాయను పరిశీలించారు. దీనిని చూసిన కొంత మంది చేతబడి అని ప్రచారం చేయగా మరి కొంతమంది ఇది ఆకతాయిలు చేసిన పనేనని కొట్టిపారేశారు. ఏది ఏమైనా పాఠశాలలో చేతబడి అంటూ పుకార్లు షికార్లు చేయడంతో గ్రామస్తులందరూ తండోపతండాలుగా స్కూలు వద్దకు వచ్చి పరిశీలించారు.

## ఎదురుగడ్డలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుక







### హాజరైన కొత్తగూడెం, వైరా ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ జితేష్

**లక్ష్మీసువిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలం ఎదురుగడ్డ గ్రామపంచాయతీ కేంద్రంలో గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, బంజారా జాతి ముద్దుబిడ్డ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం సేవాలాల్ మహారాజ్ కు భోగ్ బండారో సమర్పించారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడారు. 1739 ఫిబ్రవరి 15న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతంలో సేవాలాల్ మహారాజ్ జన్మించాడని చెప్పారు. జగదాంబ దేవి ఆశీస్సులతో అనేక తండాల్లో పర్యటిస్తూ బంజారా జాతిని జాగృతం చేశారని కొనియాడారు. బాల బ్రహ్మచారిగా, జగదాంబ దేవి భక్తుడిగా బంజర జాతిని సన్మార్గంలో నడిపిన ఆదర్శ ధర్మ గురువు అని గుర్తు చేశారు. వారు చూపిన బాటలో నేటి బంజారా సమాజం నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గిరిజన జేఏసీ నాయకులు సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, దేవీలాల్ నాయక్, ధరావత్ నాగరాజు నాయక్, సీతారాంపురం గుగులోత్ బాలు నాయక్, గోర్ సీక్వాడి బోజ్యా నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లా అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శులు మోహన్, పూర్ణచందర్, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు లాల్ సింగ్ నాయక్, అరుణ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి శీను నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్, సురేష్ నాయక్, రవి రాథోడ్, కాన్షిరామ్, శివ నాయక్, బట్టు హుస్సేన్ నాయక్, గోర్ బంజారా పోరాట సమితి దుర్గాప్రసాద్, సేవాలాల్ ఉద్యోగ సేన బాలకృష్ణ, మోహన్ నాయక్, జుమ్కీలాల్, లాలూ నాయక్, కృష్ణ నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగ సీతారాములు, కోనేరు చిన్ని, జేబీ శౌరి, మండే హనుమంతరావు, విగ్నేష్ నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంబాబు, దల్సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, మాజీ ఎంపీటీసీ గోవింద్, రామనాథం, మాజీ కౌన్సిలర్ గొబ్రియా నాయక్, గిరిజన సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి విద్యార్థి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–** అర్హులైన విద్యార్థులందరూ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఇంటరన్ షిప్ ఎంపికైన విద్యార్థులకు నెలవారీ భత్యం రూ 5000, ఒకసారి రూ 6000 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం ఆరు నెలలు ఉద్యోగ శిక్షణ, వాస్తవ ప్రపంచ అనుభవాన్ని, అతి పరమైన వాణిజ్య నెట్వర్కను రూపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి, కుటుంబంలో ఎవ్వరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండరాదని తెలిపారు. విద్యార్హతలు 10వ, 12వ, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లమా లేదా డిగ్రీ కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (2023–24)లో కుటుంబ సంవత్సరాల ఆదాయం రూ 8 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు హెచ్‌టిటిపిఎస్://పిఎం ఇంటర్న్షిప్.ఎంసిఏ .జిఓవి.ఐఎన్ ద్వారా మీ ఆసక్తుల ఆధారంగా వివిధ రంగాల్లో అవకాశాలను అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ ల ను ఎంచుకొని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. మీ పరిధిలోని యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, స్వాతంత్రం పొందడానికి, వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకునేలా అందరూ ప్రోత్సహించాలని తెలిపారు.ఈ ఇంటరన్ షిప్ మొదటి దశలో ఇప్పటికే 2.5 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించారని, రెండవ దశలో భాగంగా దరఖాస్తుల ప్రక్రియ ఫిబ్రవరి 12 తేది నుండి మార్చ్ 11 వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారందరూ అద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ పథకం దరఖాస్తు కు సంబంధించి సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800116090 సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

## హమాలీ 4వ రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన టియుసిఐ



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** హమాలీ నాలుగవ రాష్ట్ర మహాసభకు సంబంధించిన పోస్టర్లను సోమవారం ఇల్లందు గిరిజన కార్పొరేషన్ జిసిసి హమాలీల జనరల్ బాడీ సమావేశంలో ఆవిష్కరించారు. ఈనెల 21 న ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ నాలుగో రాష్ట్ర మహాసభ పెద్ద ఎత్తున హమాలీ సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా టియుసిఐ జిల్లా నాయకులు పాయం వెంకన్న హమాలీలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ, మిల్ వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు మూడు లక్షలకు పైగా వివిధ రంగాల్లో హమాలీ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్, సివిల్ సప్లై, ఎఫ్సీఐ,గ్రానైట్,మార్బుల్, ప్రభుత్వ ప్రైవేట్ గోదాంలో, మార్కెట్, రైల్వే,ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, బజార్ హమాలీ జట్టు, మూట కళాసి, దడవై పేరుతో వీరిని పిలుస్తారని, రైస్ మిల్, ఆయిల్, విత్తన శుద్ధి, జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులలో పనిచేసే ఆపరేటర్స్, మేస్త్రి హమాలీ,దినసరి మహిళా కూలీలు గుమస్తాలుగా కార్మికులుగా పనుల్లో కొనసాగుతున్నారని తెలిపారు. ఎగుమతులు దిగుమతులు నిలుపుదల చేస్తే ఎక్కడ పని అక్కడ ఆగిపోతుందని నిత్యం అలాంటి ముఖ్యమైన పనులు చేస్తున్న హమాలీ మిల్ వర్కర్స్ కు ఎలాంటి చట్టం లేదని అభద్రతా భావంలో బ్రతుకులేడిస్తున్న హమాలీ మిల్ వర్కర్స్ కు సమగ్ర చట్టాన్ని చేయాలని ఆయన కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడంవల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థమవుతుందన్నారు. హమాలీ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. పని భద్రతా హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీయమైన పరిస్థితిలో కార్మికులు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ అమాలి నాయకులు గట్టు ఎలేందర్, మోటం సంపత్, బొల్లా సీతారాములు, బొల్లి రవి, భాజ్య శీను, సందీప్ పవన్ కళ్యాణ్, వార శ్యామ్ పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ విజేతలుగా వి వి విద్యాలయ విద్యార్థులు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఆదివారం నాడు హైదరాబాద్ నాంపల్లి లో ఒలింపియాడ్ విజేతలుగా వి వి విద్యాలయ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసి ఘన సన్మానం అందుకున్నారు.2024 డిసెంబర్ 28న నిర్వహించిన సుచిరిండియా ఫౌండేషన్ సివి రామన్ రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ పరీక్షలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వివి విద్యాలయం పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు . వారిలో ఇద్దరు విద్యార్థులు 1వ తరగతికి చెందిన జి.రచిత్ మరియు 5వ తరగతికి చెందిన ఎస్కె.అస్ఫియ ప్రతిష్టాత్మక యంగ్ జీనియస్ అవార్డు జిల్లా రెండవ మరియు మొదటి ర్యాంక్‌ను గెలుచుకున్నారు. వారికి లయన్ సుచిరిండియా ఫౌండేషన్ సి ఈ ఓ డాక్టర్ వై.కిరోన్ , ముఖ్య అతిథి గా రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, టాలీవుడ్ నటుడు రావు రమేష్ పాల్గొని లలిత కళాతోరణం ఆడిటోరియంలో ఫౌండేషన్ తరపునా అవార్డులను అందజేసినారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

### - కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సత్తుపల్లి పట్టణ, రూరల్ మండలం బీఆర్ ఎస్ ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,కేసిఆర్ అభిమానుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత,భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## విద్యార్థుల మధ్య సఖ్యత అలవర్చాలి

### -అధికారుల నిర్లక్ష్య వైఖరితో విద్యార్థుల ఘర్షణ

### - ఎస్ఎఫ్ఐ నాయకులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**




పెనుబల్లి మండలం కుప్పెనకుంట్ల గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ సీనియర్ జూనియర్ విద్యార్థుల మధ్య జరిగిన గొడవకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయి శేషు అన్నారు. జూనియర్ విద్యార్థులపై సీనియర్ విద్యార్థులు దాడి చేస్తున్న సమయంలో అక్కడ ఉన్న ఉపాధ్యాయులు, అధికారులు ఏమయ్యారని ప్రశ్నించారు. విద్యార్థుల మధ్య జరిగిన గొడవలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఘర్షణలు తలెత్తడం విద్యార్థులపై ప్రభావం చూపుతుందని విచారణ వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా సదరు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఇలాప్రోలు మణికంఠ, పెనుబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు భాను శ్రీకర్,స్వామి, కల్లూరు మండల అధ్యక్షుడు ప్రేమ్, నాయకులు తరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రామారావు చొరవతో పేద మహిళకు కృత్రిమ కాలు

### -మానవత్వం చాటిన ఎస్సై రామారావు

**కారేపల్లి :సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు చొరవతో రోడ్డు ప్రమాదంలో కాలుపోయిన మహిళ మంచానికే పరిమితమైన మహిళకు సోమవారం విజయవాడలో కృతిమ కాలు అమర్చారు. కారేపల్లి మండలం గాంధీనగర్ కు ఎజ్జు సునిత 2022 అగష్టు మాసంలో ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదం కాలు నుజ్జునుజ్జు కాలు తీసేయాల్సి వచ్చింది. రెక్కాడి తేకాని డొక్కాడని ఆ పేద కుటుంబం దుర్భర పరిస్థితి ఎదుర్కొంటుంది. కూలీకి వెళ్ళాల్సిన భర్త రవీందర్ భార్య అవసరాలు తీర్చటానికి ఇంటికే పరిమితం కావల్సి వచ్చి ఆర్థికంగా అవస్థలు పడుతున్నారు. కనీసం సునిత తన ద్కెనదిన అవసరాలు కోసం కృతికాలు అమర్చితే కుటుంబానికి అసరా ఉంటుందని బాధితురాలు



సునిత ధీనగాధను తుడుందెబ్బ నాయకులు సోది కోటేశ్వరరావు కారేపల్లి టాస్క్‌ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి తీసుకవచ్చారు. నాణ్యమైన ప్రొస్తేటిక్ లింబ్(కృత్రిమకాలు) కు రూ.లక్ష ఖర్చు అవుతుండటంతో ఎస్సై రామారావు స్వచ్ఛంద సేవకుల్కెన విజయవాడకు చెందిన శ్రీనివాసరావు కు విషయం తెలిపారు. శ్రీనివాసరావు ఆర్థిక సాయంతో ఇవాల్యూషన్ ప్రొస్తెటిక్ లింబ్స్ సంస్థ ప్రతినిధి జన్ను నాగరాజు ఆధ్వర్యంలో సునితకు విదేశాల నుంచి తీసుకవచ్చిన ప్రొస్తెటిక్ లింబ్‌ను సోమవారం అమర్చారు. దీంతో సునిత నడుస్తూ సాధారణ పనులు చేసుకుంటుంది. కఅత్రిమ కాలు అమర్చటానికి చొరవ చూప మానవత్వం చాటిన ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై పుష్పాల రామారావు, దాత శ్రీనివాసరావు లకు బాధిత మహిళ ఎజ్జు సునీత కుటుంభం కృతజ్ఞతలు తెలిపింది.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు....

### -స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేద్దాం...

### -ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ విఫలం...

### -రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే...

**కల్లూరు, ఫిబ్రవరి17(సూర్య న్యూస్):**

మండల కేంద్రంలో మెయిన్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర సాధకుడు జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ , మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర సాధకుడు కెసిఆర్ 10 సంవత్సరాల పరిపాలన దేశంలోనే తెలంగాణను ప్రథమ స్థానంలో ఉంచారని అన్నారు.మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీ రయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి బి.ఆర్.ఎస్ పార్టీని అగ్రస్థానం ఉంచాలని కోరారు. రాబోయే రోజుల్లో మరల కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ 100 సీట్లతో అధికారములోకి రానుందని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఇచ్చిన హామీలు



నెరవేర్చకుండా ఇటు ప్రజలను, రైతులను మోసం చేసి సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ,సొసైటీ చైర్మన్ బొబోలు లక్ష్మణరావు, మాజీ జడ్పీటీసీ లు మేకల కృష్ణ, జర్పుల లీలావతి, కాటమనేని వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచులు గొల్లమందల ప్రసాద్, నందిగం ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్ కిరణ్, జక్కంపూడి కిషోర్, వల్లభనేని రవి,కమ్మి, బొక్క వెంకటేశ్వర్లు, పెద్ద బోయిన నారాయణ,దార్ల నరసింహారావు, లక్ష్మణ్, నేపాల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

### -మిర్చికి రూ.25 వేలు మద్దతు ధర కల్పించాలి

### -తెలంగాణ రైతు, వ్యాకస సంఘం నాయకుల నల్లమల ప్రతాప్ - గాయం తిరపతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతు కూలి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 18 మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలో సోమవారం రంగారావు బంజర గ్రామాల్లో మిర్చి కల్లాలు, మిర్చి తోటల్లో రైతులను కలుసుకొని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం పెనుబల్లి మండల అధ్యక్షుడు నల్లమల అరుణ ప్రతాప్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో ఖమ్మం పరిసర ప్రాంతాల్లో మిర్చి సాగు అవుతున్న నేపథ్యంలో ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు .ఫిబ్రవరి 18 మంగళవారం మహా ధర్నా ఉదయం 9 గంటలకు జరుగుతుందని తెలిపారు.మిర్చి కింటాకు రూ. 25 వేలు ధర నిర్ణయించి ప్రభుత్వం నాఫెడ్, మార్క్ ఫెడ్ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత సీజన్ ప్రారంభం లో మిర్చి కింటాకు రూ. 23 వేలు ధర ఉంటే నేడు రూ.12 వేలు ధర కూడా మార్కెట్లో రైతులకు లభించడం లేదని అన్నారు. వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని మరోవైపు సగం కి ధర పడిపోయి మిర్చి రైతులు ఆత్మహత్యలు కొనసాగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు సంబర రామూర్తి, సత్య నందం, రామారావు, ఓరుగంటి రామకృష్ణ, సంబోజూ వెంకటేశ్వర్లు, పడగల సత్యం, వెంకన్న, ముప్ప వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి ....

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలిలి

### -సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పా ట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నా మని అనా న్నరు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ లో మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉం డాలని, పదార్ధాల బ్రాండింగ్ పెంచేందుకు ప్రయత్నించాలని అన్నారు .మహిళా మార్ట్ కు అవసరమైన నిధులను డి.ఆర్.డి.ఓ. ద్వారా రెండు రోజులలో అందించడం జరుగుతుందని, పనులు నాణ్యతగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్, బ్రిక్ వర్క్, వైట్ సర్ఫేస్ వచ్చే సోమవారం నాటికల్లా పూర్తి చేసి పెయింటింగ్ చేసే విధంగా సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్









**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్బంగా మమత హాస్పిటల్ నందు కేక్ కటింగ్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ 35 పార్టీలను ఏకం చేశారు.తెలంగాణ రాష్ట్రం కోసం ఒక్కడిగా బయలుదేరి రాష్టాన్ని సాధించారనీ 2023లో తెలంగాణ ప్రజలు కొంచెం తికమక పడ్డారనీఇప్పుడు ప్రజలకు అర్థమైందన్నారు .బీఆర్ఎస్ గురుకుల పాఠశాలలో కొన్ని వేల అప్లికేషన్లు వచ్చేవికాంగ్రెస్ పాలనలో సరైన సదుపాయాలు లేక దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారన్నారు.కేసీఆర్ కు పేరు రాకూడదని కేసీఆర్ కట్టిన అంబేద్కర్ విగ్రహం దగ్గర గేట్లు ఓపెన్ చేయట్లేదనీకేసీఆర్ కట్టిన సెక్రటేరియట్లోరాత్రిపూట వర్క్ చేస్తున్నార న్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో స్ఫూర్తినిచ్చిన తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చారనీ కాంగ్రెస్ పాలనలో పేర్లు మార్పు తప్పితే ప్రజల జీవితాల్లో మార్పు రాలేదనీ అన్నారు.తెలంగాణ సమాజం ఆలోచిస్తున్నారని,జరిగిన పొరపాటు కు చింతిస్తున్నారు.14 నెలల్లోనే కేసీఆర్ పాలన కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ లాంటి పరిపాలన దక్షకుని కోరుకుంటున్నారు.అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ప్రజల కోసమే.... బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు .ఎక్కడ ఉన్నా ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారు.కేటీఆర్ నాయకత్వంలో ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రం అద్భుతంగా ముందుకు పోయిందనీల గచర్ల గిరిజన రైతులకు కేటీఆర్ అండగా నిలిచారన్నారు.కాంగ్రెస్ పాలనలో మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేదనీ,రుణమాఫీ అరకొరక చేశారు.రైతుల పండించిన ఏ పంటకు కాంగ్రెస్ పాలనలో గిట్టుబాటు ధర లేదు అని అన్నారు.420హామీలు, ఆరు గ్యారెంటీలు ఏ ఒక్కటి కూడా సరిగ్గా అమలు కాలేదు.ప్రజల ఆశపడి ఓటు వేశారని.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీయాలన్నారు.కెసిఆర్ సక్కగా నిలబడుడు కాదు తెలంగాణ సమాజాన్ని చక్కగా నిలబెట్టిండు.కేసీఆర్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించి తెలంగాణ సమాజం కోసం పాటుపడాలని కోరుకుంటున్నానన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,సీనియర్ నాయకులు ఆర్ జె సి కృష్ణ,టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్,మండల అధ్యక్షుడు వీరునాయక్,మహిళా అధ్యక్షురాలు కొల్లు పద్మ,ప్రచార కార్యదర్శి షకీనా,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.రక్తదానం చేసిన వారిలో పిన్ని కోటేశ్వరరావు,బొమ్మేర రామ్మూర్తి,పల్లి ఉపేందర్,మాతంగి అనిల్ పోటు శరత్,మిరియాల రమేష్,మున్నా,చంటి,వెంకట్ పాల్గొన్నారు.

# ఖమ్మం తెలంగాణ భవన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### -జిల్లా పార్టీ నేతృత్వంలో వృక్షార్చన లో భాగంగా మొక్కలు నాటిన గులాబీ దండు.

### -కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు, కార్యకర్తలు.

### -లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ జయ జయ ధ్వానాలు..





**ఖమ్మం సూర్య బ్యూరో( సోమవారం).**
ఖమ్మం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవన్ లో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం తినిపించుకున్నారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ ఏడాది వృక్షార్చన నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ఇచ్చిన పిలుపులో భాగంగా మొక్కలు నాటారు ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావులు తలా ఒక మొక్క నాటారు. మిగతా నాయకులతో కలిసి పార్టీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటించి కేసిఆర్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు తరలివచ్చారు. మొదట మొక్కలను నాటారు. అనంతరం పార్టీ కుటుంబ సభ్యులతో కేక్ కటింగ్ చేశారు, లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ నినాదాలు చేస్తూ.. కెసిఆర్ కి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ ప్రాంగణాన్ని అందంగా ముస్తాబు చేశారు. కేసీఆర్ శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యాలయం మొత్తం గులాబీ రంగు బెలూన్లతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, రూరల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, తాళ్లూరి జీవన్ కుమార్, ఉప్పల వెంకట రమణ, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, కార్పొరేటర్లు తోట వీరభద్రం, శీలంశెట్టి వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, మరియు నాయకులు సామినేని హరిప్రసాద్, ముత్యాల వెంకటప్పారావు, వుబ్బలపల్లి నిరోష, సద్దాం షేక్, కృష్ణ ప్రసాద్, మహర్షి, బంక మల్లయ్య, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, నెమలికొండ వంశీ, బురాన్, ఆసిఫ్ అహ్మద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సత్వరమే సాగునీటిని సరఫరా చేయాలి

### -మండల ప్రజావాణిలో వామపక్ష నాయకుల వినతి




**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**
సత్వరమే బోనకల్ బ్రాంచ్ కెనాల్ కు సాగునీటిని సరఫరా చేసి మొక్కజొన్న పంటలను కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమంలో ప్రత్యేక అధికారులను కోరుతూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మొక్కజొన్న పంటలు నీటి ఎద్దడితో వడబడి పోతున్నాయని, ఇప్పటికే కంకిదశలో ఉన్నందున దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికే కౌలు రైతులు అప్పుల పాలయ్యారని, ప్రస్తుత మొక్కజొన్న పంటలు సాగునీరు అందకపోతే పండించిన పంటలు చేతికి రాక మరింత అప్పుల పాలవుతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారబంధిని ఎత్తివేసి నిరంతరం సాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, నాయకులు గుంపుల జయరాజు, అంగడాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డి.ఆర్. డి.ఓ. సన్యా సయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మంలోని గ్లోరీ జీసస్ సోషల్ సర్వీస్ సొసైటీ వర్క్ అసోసియేషన్ డైరెక్టర్ డి. గంగయ్య తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రభుత్వ ఆధీనంలో నిరుపయోగంగా ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బోనకల్ మండలం రావి నూతల గ్రామానికి చెందిన ఎం. సీత పేదరికంలో ఉన్న తనను ఖమ్మం దగ్గరలో ఉన్న బీసీ గురుకులంలో స్వీపర్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిబిసిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపటాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని బి. విజయ, బచ్చోడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 7.5 లక్షలు ఖర్చుచేసి టాయిలెట్ల రిపేర్లు, కరెంట్ నీటి వసతి కోసం పనులు చేశామని, తమకు అడ్వాన్స్ 25 వేలు మినహా ఏ బిల్లు రాలేదని, తమకు త్వరగా బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణా ఆత్మ గౌరవం కే.సి.ఆర్ - గుండాల కృష్ణ

**- యస్.బి.ఐ.టి.లో మొక్కలు నాటి ఉద్యమ నేత జన్మదిన వేడుకలు**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** మలిదశ తెలంగాణా ఉద్యమ నేత, రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీక అయిన మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్రావు జన్మదినం సందర్భంగా స్థాయిన యస్ .బి.ఐ.టి. కళాశాల విద్యార్థుల సమక్షం లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహి ంచినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నిలిపి అసాధ్యమనుకున్న రాష్ట్ర సాధనను సుసా ధ్యం చేసిన కే.సి.ఆర్. మరిన్ని జన్మది నాలు జరుపుకోవాలని కృష్ణ కోరా రు. తన ప్రాణాలను సైతం లెక్కించ క సాధి ంచిన తెలంగాణా రాష్ట్రం దేశ రాజ కీయాలలో పెను మార్పులు తీసుకువచ్చిందని వారు గుర్తు చేసారు.కే.సి.ఆర్. పాలనా కాలం రాష్ట్ర నిర్మాణంలో సువర్ణక్షరాలతో లిఖించదగినదని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. రైతులు, విద్యార్థులు మరియు మహిళలు కే.సి.ఆర్. పాలనలో బంగారు తెలంగాణకు సాక్షులు అని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకలలో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసి కే.సి.ఆర్. పై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి....

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మహిళలు బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలి**

**-అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరేలా బ్యాంకింగ్ సేవలు అందించాలి**

**-యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముస్తఫా నగర్ బ్రాంచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):** బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముస్తఫానగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకు నూతన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు. సమాజంలో ధరలు పెరుగుతున్నాయని, పెరుగుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో డబ్బులు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందని అన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడం, పై చదువులు చదవడం, ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో పనిచేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయని అన్నారు. వీధి వ్యాపారులు, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, చిన్న, సన్న కారు రైతులకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పు తీసుకుని వస్తాయని అన్నారు. బ్యాంకు మేనేజర్ గదిలోకి ప్రతి కస్టమర్ కు అనుమతి ఉండాలని, పేదలను కష్టాల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు బ్యాంకులు ఉపయోగ పడాలని, మహిళలకు డబ్బు అంటే భయం పోవాలని, బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.దేశంలో అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి చేరాలంటే బ్యాంకింగ్ వ్యవస్థను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళలు సొంత బ్యాంకింగ్ ఖాతాలు ప్రారంభించి, మనం చేసే వ్యాపారా లకు సంబంధించిన సంపూర్ణ లావాదేవీలను బ్యాంకుల ద్వారా నిర్వహించాలని అన్నారు. బ్యాంకు నూతన బ్రాంచ్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పరిసరాల్లో ఉన్న ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, సేవింగ్స్, డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ వంటి అనేక సేవలు అందించడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగవు తాయని అన్నారు. బ్యాంకులు అందించే రుణాలను మంచి పనులకు వినియోగించి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. బ్యాంకింగ్ సేవలు అందడం ద్వారా సమాజంలో స్పష్టమైన మార్పులు కనిపిస్తాయని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ 25 మంది లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ కింద 22 లక్షల 50 వేలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్ధిదారులకు కోటి 75 లక్షలు, 124 స్వ శక్తి సంఘాల మహిళలకు 21 కోట్ల 56 లక్షల 50 వేల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఏ. హనుమంత రెడ్డి, ఏజీఎం లు టి. సర్వేష్, ఎన్. సుధాకర్ రావు, చీఫ్ మేనేజర్ ఆర్. రాజా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా పర్వీన్, పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు మండల పరిధిలోని లచ్చ గూడెం ,తిమ్మినేని పాలెం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, జిల్లా నాయకులు మంకెన రమేష్ , మాజీ వైస్ ఎంపీ పీ గురజాల హనుమంతరావు బొడ్డు వెంకటరామయ్య పలు గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మండల నాయకులు పాల్గొన్నారు. తిమ్మినేని పాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ మదార్ కార్యదర్శి నాదెండ్ల జయరాజు సామినేని జమలయ్య షేక్ బాబు,పోటు బిక్షం,దారెల్లి ప్రభుదానం,షేక్ మీరా సాహెబ్, తెల్లబోయిన గోపి, నాగరాజు,కంచంనరేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

## - మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా, -భారీ కేక్ కట్ చేసిన బి ఆర్ యస్ నాయకులు





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి, కెసిఆర్ 71 వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ం వద్ద భారీ కేక్ ను కట్ చేసి ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు ఈ క్రమంలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్షలు చేపట్టి సకల జనుల సమ్మెతో తెలంగాణకు బాటలు వేసి రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మరోమారు ముఖ్యమంత్రిగా చూడాలనే కాంక్ష ప్రజల్లో ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాలలో చెరగని ముద్రను వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, నియోజవర్గ నాయకులు సోయం వీరభద్రం, తూత నాగమణి, మాజీ వైస్ ఎంపీపీ ధారా మల్లికార్జున రావు, రైతు సంఘం నాయకులు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వం రావు, బి ఆర్ ఎస్ మండల నాయకులు జలగం వాసు బాబు, ఆర్యవైశ్య జిల్లా నాయకులు ధారా యుగంధర్, మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, తెలంగాణ ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు,మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బుడే,పట్టణ నాయకులు యార్లగడ్డ శ్రీనివాస్, నాయక పోడు సంఘం నాయకులు రావుల శ్రీనివాసరావు, మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా, కవులూరి నాగయ్య, పాకనాటి శ్రీనివాసంావు,బెక్కం వెంకటేశ్వరరావు, సున్నం నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# గొల్లగట్టు లింగమంతుల జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించాలి

## - పగడాల నాగరాజ బిఆర్ఎస్ నగర అధ్యక్షులు

ఖమ్మం (సూర్య బ్యూరో):
ఖమ్మం నగరంలో 51వ డివిజన్ నుండి గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతరకు జ్వాల నర్సింహారావుకు చెందిన యాదవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కదలి వెల్లడం జరిగింది. గొల్లగట్టు లింగమంతుల జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజ కోరారు. ఈరోజు గొల్లగట్టు లింగమంతుల జాతరకు జ్వాల నర్సింహారావు కుటుంబ సభ్యులు బంధువులు వెళ్తున్న సందర్భంగా పగడాల నాగరాజ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వైభవంగా రెండేళ్ల ఒక సారి జరుగే గొల్లగట్టు లింగమంతుల జాతర జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతిపెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దూరాజ్ పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లింగమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజులు సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లో గల యాదవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో కదలి జాతరకు వెల్లడం జరిగిందన్నారు. గొల్లగట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని కొనియాడారు. దాదాపు వేయి సంవత్సరాలకు పైగా ఈ జాతర నడుస్తున్నట్లు ఆనాటి



కళ్యాణి చాళుక్యులు 11వ శతాబ్దంలో గిరి దుర్గం పైన జాతర ప్రారంభించారని శాసనాల ద్వారా తెలుస్తోందన్నారు. శివుడిని లింగమంతుల స్వామిగాను చౌడమ్మను శక్తి రూపిణీగా బావించి ఉంద్ర కొండపై రెండు గుడులను కట్టి జంతు బలితో నైవేద్యం చేస్తూ జాతర ప్రారింభించబడుతుందని ఈ జాతర వేడుకలకు యాదవులు కురుమలే కాకుండా నాలుగైదు రాష్ట్రాల నుంచి అనేక సాంస్కృతుల సాంప్రదాయాలను అనుసరించి దాదాపు ఎనబై లక్షల మంది భక్తులు పాల్గొంటారని తెలిపారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన జాతర రాష్ట్ర పండుగగా గుర్తుంపుకు నోచుకోక పోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ జాతరకు డివిజన్ నుండి పెద్ద సంఖ్యలో యాదవ కుటుంబాలు కదలి వెల్లడం జరిగిందన్నారు.

# మండల అభివృద్ధికి సహకరించండి..

## -కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం పర్యటనలో భాగంగా ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు సమస్యలు ఎర్రగుంటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, పశు వైద్యశాలలో రెగ్యులర్ వైద్యున్ని నియమించాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

రెవిన్యూ మంత్రి సానుకూలంగా స్పందించి ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఖాళీ స్థలాన్ని పరిశీలించి 50 పడకల వైద్యశాలగా మంజూరు చేయిస్తానని, పశు వైద్యశాలలో రెగ్యులర్ వైద్యున్ని ఏర్పాటు చేయిస్తానని, మండలంలో ఉన్న యువతీ యువకులకు ప్రత్యేక గుర్తింపు కల్పిస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**



మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో సోమవారం తెలంగాణ సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గుంపెన సొసైటీలో మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ఆయన పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రజల కన్న కలలు సహకారం కావాలంటే రాబవు రోజుల్లో కేసీఆర్ మళ్ళీ అధికారులకు రావాలని ఆకాంక్షించారు. కెసిఆర్ నిండు నూరేళ్లు చల్లగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మామిళ్ళపల్లి రామారావు, కొత్తూరు వెంకటేశ్వరరావు, భారత రాంబాబు, బోయినపల్లి గోపీనాథ్, చల్లా రాంబాబు, పానుగంటి రాఘవులు, పెద్ద గౌండ్ల పుల్లారావు, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు, నరసింహారావు, ప్రవీణ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలలో నాలుగు అవార్డులు గెలుచుకున్న క్లబ్ అధ్యక్షుడు అంకతమామహేశ్వరరావు

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్ ) -**




లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన అనం తరం అతి తక్కువ కాలంలోనే పలు సేవా కార్యక్రమాలను ని ప్రజల మన్ననలు పొందుతున్న లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో నాలుగు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం సత్తుపల్లి లో జరిగిన రీజియన్ 6 మీట్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట చేసిన సేవలను ప్రముఖులు కొని యాడారు. ఈ క్రమంలోనే అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, క్లబ్ బృందం మండల వాసులకు చేసిన సేవలకు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలలో సహకరించిన క్లబ్బు బాధ్యులకు అయిన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో దమ్మపేట లైన్స్ క్లబ్ టీం సభ్యులు, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, ఆర్యవైశ్య జిల్లా సంఘం నాయకులు దారా యుగంధర్, చామర్తి గోపి శాస్త్రి, కక్కిరాల రమేష్, గూడపాటి వెంకట్రావు,ఎర్ర గొర్ల రాధాకృష్ణ, పసుమర్తి ముక్తేశ్వరరావు,కక్కిరాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న జరిమానాల పరంపర

**సూర్యా ప్రతినిధి ఖమ్మం**




నిర్మాణ సమయంలో నిబంధనలు పాటించకుంటే 10000 లు. జరి మానా విధించినకార్పొరేషన్ శాని టేషన్ సిబ్బంది. సోమవారం ఖమ్మ ం కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలో మేకలబండ పార్క్ 2 ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల మూలమలుపు వద్ద కొత్తగా నిర్మిస్తున్న ఇంటి యజమాని మెటీరియల్స్ ను నడిరోడ్డుపై నిల్వ చేసి నిర్మాణం చేపడుతుండటంతో స్థానికుల,వాహనదారుల పిర్యాదు మేరకు కమిషనర్ ఆదేశాలతో శానిటరీ సూపర్ వైజర్ మాదాసు సాంబయ్య. శానిటరీ ఇన్స్పెక్టర్ కలకోట మల్లయ్య, జవాన్ కాటం శివారెడ్డి ,భద్రయ్య,విష్ణు,గుమ్మడి రమేష్ లతో వెల్లి రు 10,000 లు జమానా విధించటం జరిగింది.

# ఘనంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) జన్మదిన వేడుకలు చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముందుగా చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ నేతలు మొక్కలు నాటారు. అనంతరం భారీ కేకును కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ స్వరాష్ట్రకలను కెసిఆర్ చావు నోట్లో తలపెట్టి సాధించారని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారం చేపట్టి కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన కృషి అమోఘం అన్నారు. ఇలాంటి వ్యక్తి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, మాజీ సొసైటీ చైర్మన్ మేడా మోహన్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు సూర వెంకటేశ్వర్లు, మండల నాయకులు నరుకుల్ల వాసు, కేలోతు శ్రీనివాస నాయక్, భూపతి శ్రీనివాసరావు, గాదె లింగయ్య, పత్తిపాక వెంకటేశ్వర్లు, పూసం వెంకటేశ్వర్లు, నరుకుల్ల అప్పాజీ, గుగులోతు ప్రవీణ్ ప్రకాష్, శ్రావణ్, బాదుషా, యాకూబ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లుడిపై పెట్రోలు పోసి నిప్పు పెట్టిన సంఘటనలో వ్యక్తి మృతి

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

### గోప్యంగా 14 రోజులపాటు ఉంచిన వైనం

### మృతి చెందాకనే వెలుగులోకి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని రామచంద్రుని పేటలో భార్యా, పిల్లలను చూసేందుకు అత్తారింటికి వచ్చిన అల్లుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపుపెట్టుకున్న సంఘటన. మంటలకు తాళలేక, ఎంతగా, మొత్తుకున్నా వారు తలుపు తీయకపోవడంతో, పక్కనే ఉన్న నీటితొట్టిలో దూకాడు. బోడు పోలీసుల కథనం ప్రకారం... పాల్వంచ మండలంలోని దంతెలబోరు ఎస్సీకాలనీకి చెందిన, బల్లెం చిన్న వెంక టేశ్వర్లు పెద్ద కుమారుడు బల్లెం గౌతమ్ (23) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామానికి చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు కుమార్తె కావ్యను ,రెండేళ్ల కిందట ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం వీరికి ఇద్దరు కుమార్తెలున్నారు. సుజాతనగర్ లో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. జనవరి నెల కావ్య తన ఇద్దరు పిల్లలతో కలిసి రామచంద్రునిపేటలోని పుట్టింటికి వచ్చింది. ఈ నెల 2తేది రాత్రి గౌతమ్ తన పిల్లలు, భార్యను చూసేందుకు రామచంద్రునిపేటకు వచ్చాడని , గౌతమ్ ను ఇంటి లోపలికి రానీయకుండా అత్తా ,మామ, బావమరుదులు అడ్డుకున్నారని ,దుర్భాషలాడి, దాడి చేయడంతో పాటు, గౌతమ్ పై పెట్రోలు పోసి నిప్పంటించారని తెలిపారు.అనంతరం అందరులోపలికి వెళ్లి తలుపులు వేసుకున్నారని ,మంటల్లో కాలుతూ ఆర్తనాదాలు చేస్తున్నా రక్షించలేదన్నారు. పక్కనే ఉన్న నీటి తొట్టిలో దూకిన గౌతమ్ నుచుట్టు పక్కల వారు గమనించి బయటకు తీసి, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారన్నారు. అక్కడి పరిస్థితి విషమించడంతో ఖమ్మం, వరంగల్ ఎం జీఎంకు తరలించారన్నారు. 14 రోజుల పాటు చికిత్స పొందిన గౌతమ్ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. బోడు ఎస్ఐ పొడిశెట్టి .శ్రీకాంత్ ఈ నెల 2న రామచంద్రునిపేటలో ఘటన జరిగిందని, 11న మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. కాగా, ఈ నెల 2న ఘటన జరిగి, 11న ఫిర్యాదు వచ్చినప్పటికీ ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడంతో ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు







రోగులకు పండ్లు పంపిణి, మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి,ప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ముందుగా నాయకులు స్థానిక సాయిబాబా ఆలయంలో కెసిఆర్ క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేసి, ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ నిర్వహించారు. యల్లంకి సత్యనారాయణ నివాసం వద్దకు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన కేక్ ను సత్యనారాయణ, గిరిబాబు కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి.. స్వీట్లు పంచుకున్నారు. అనంతరం నాయకులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.కెసిఆర్ ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలుదాస్ కృష్ణమూర్తి,బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, భూక్యా సేవా, సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి,లకావత్ హేమ్లు, రెడ్డిబోయిన రాము,భూక్యా జవహార్ లాల్,మాజీ వైస్ ఎంపీపీ కొడెం సీతాకుమారి, మాజీ ఎంపీటీసీలు వాడ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఈసాల వేంకటేశ్వర్లు, భూక్యా రాములు,బాణోత్ హరిలాల్, వాంకుడోత్ వెంకన్న,బీఆర్ఎస్ మండల నాయకులు దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సిద్దిబోయిన పుల్లారావు, బాణోత్ శంకర్, చందర్, బిక్కు, తాళ్లూరి రామారావు, పుల్లయ్య, హనుమంతు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రమైన టేకులపల్లిపార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బోడ. బాలు నాయక్,ఉపాధ్యక్షులు చీమల సత్యనారాయణ,జిల్లా నాయకులు బానోతు రామ,అధికార ప్రతినిధి బానోతు కిషన్,ఉద్యమ నాయకులు భూక్యా లాలూ,కుమ్మరి కిరణ్,తేజావత్ రవి,భూక్యా బాలకృష్ణ, జలాది అప్పారావు,మూలన సర్,బానోతు రవి,మూడు బాలు,మూడు మాంద్యం,బోడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డిబ్లాక్ నుండి బాడీ లారీలకు బొగ్గు లోడింగ్ ప్రారంభించిన, ఓసి మేనేజర్

### సంవత్సరన్నర కాలంగా బొగ్గు లోడింగ్ లేకపోవడంతో వలసబోయిన కార్మికులు

### బొగ్గు లోడింగ్ కార్యక్రమంతో చిరునవ్వులు చిందిస్తున్న బొగ్గు లోడింగ్ కార్మికులు



**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్)–** ఇల్లందు సింగరేణి, జెకె పై ఓసి డి బ్లాక్, వేబ్రిడ్జి, నుండి బాడీ లారీలు బొగ్గు లోడింగ్ లేక సంవత్సరన్నర కాలంగ లోడింగ్ మీద ఆధారపడి జీవించే 600 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వలసలు పోయారని నేడు ఎనిమిది వేల బొగ్గు లోడింగ్ కు యాక్షన్ జరగడంతో బొగ్గు లోడింగ్ కార్మికుల మొహంలో చిరునవ్వులు చిందిస్తున్నారని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, కోల్ ట్రాన్స్పోర్ట్, అధ్యక్షులు వరద రామచంద్రయ్య, లారీ ఓనర్స్ అధ్యక్షులు షేక్ మౌలానా, షేక్ యాకుబ్ షావలి బొగ్గు లోడింగ్ అన్లోడింగ్, యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు అన్నారు. ఎట్టకేలకు ఈ బాడీ లారీ లకు బొగ్గు లోడింగ్ కొరకు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ హైమద్, టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, పలుమార్లు జిఎం లోడింగ్ ప్రారంభించాలని విన్నవించినామని ఎమ్మెల్యే చొరవతో బాడీ లారీలకు బొగ్గు 50 వేల టన్నులు యాక్షన్ పెట్టారని వారన్నారు.ఈ ఆక్షన్‌లో నేడు 8000 టన్నుల బొగ్గును ఇల్లందు నుండి లోడింగ్ ప్రారంభించేందుకు యాక్షన్ లో తీసుకున్నారని తెలియజేశారు. సెకండ్ షిఫ్ట్‌లో బాడీ లారీ లోడుకు పెట్టి, ఓసి మేనేజర్ పూర్ణచంద్రరావు, కోల్ బ్రాంచ్ ఇంచార్జి రాందాస్, వేబ్రిడ్జి, క్లర్కు రాంబాబు, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాడీ లారీ బొగ్గు డిస్పాచ్ లో సింగరేణికి సహకరించాలని సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకొని ఇబ్బందులు లేకుండా ట్రాన్స్పోర్టు కొనసాగే విధంగా చూడాలని వారు కోరారు. లారీలు స్టార్ట్ కావడంతో గుమస్తాలు ముఠా కార్మికులు ఓనర్లు ట్రాన్స్పోర్టర్లు చాలా ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, జెమినీ వెంకటేష్, నల్ల శీను, పాయం వెంకన్న,ఆనాటి లక్ష్మయ్య, మూర్తి, నాగేశ్వరరావు, ప్రవీణ్, నారాయణ, మోజెస్, వెంకన్న, నెల్లి కొమురయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్‌న్యూస్) –** బంజారా కుటుంబాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని గిరిజన సంఘాల ఐక్య వేదిక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన ఐక్య వేదిక సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి వేడుకలను 19న లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్డు హరిత హొటల్లో నిర్వహించేందుకు నిర్ణయం జరిగిందని తెలిపారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం తమ సహకారం అందించనుందని, నియోజకవర్గ పరిధిలోని బంజారా కుటుంబాలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్మక్రమంలో పాల్గొంటారని సాబీర్ పాషా తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 18, ఫిబ్రవరి 2025

# కేసీఆర్ అంటే కేవలం పేరు మాత్రమే కాదు.. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు






**ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి**

**నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62ఏళ్ల కలను సాకారం చేసిన ధీరుడు**

**సాగునీరు, తాగ నీరు కష్టాలను తొలగించిన అపరభగీరధుడు కేసీఆర్**

**కొత్తగూడెం తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 71వ పుట్టిన రోజు వేడుకలు**

**బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, ఇంటి వద్ద మొక్కలు నాటిన సీతాలక్ష్మి**

**కేక్ కట్ చేయడంతో పాటు పండ్లు పంపిణీ**

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** కేసీఆర్ అంటే కేవలం పేరు మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల గుండె చప్పుడని, కేసీఆర్ అంటే తెలంగాణ భావోద్వేగం, అభిరుచి, ప్రజా ఉద్యమం, ఆత్మగౌరవ పోరాటం అని, ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా కేసీఆర్ చేసిన అభివృద్ధి నిలిచిపోతుందని, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62ఏళ్ల కలను సాకారం చేసిన ధీరుడు కేసీఆర్ అని,సాగునీరు, తాగ నీరు కష్టాలను తొలగించిన అపరభగీరధుడు కేసీఆర్ అని కొత్తగూడెం తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు ప్రతి ఒక్క కార్యకర్త మూడు మొక్కలు నాటారు. వీటితో పాటు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పార్టీ కార్యాలయంలో 71మొక్కలు నాటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కాపు సీతాలక్ష్మి ఇంటి వద్ద బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె మొక్కలు నాటారు. దీనిలో భాగంగా కేక్ కట్ చేయడంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ సాధకుడు ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థిరస్థాయిగా ఉంటాడని, గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సాధించిన కేసీఆర్ ఇది కేవలం పేరు మాత్రమే కాదు.. తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని నిరూపించిన బలమైన ఉద్యమనేత అన్నారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాదనుకున్న తెలంగాణను సాధించిన ఘనుడిగా ఆయన పేరును చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా లిఖించుకున్నారన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా తన ప్రాణాల్ని పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సొంతం చేసుకున్నారని, అదే స్ఫూర్తి, అదే పట్టుదలతో ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణకు రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చడమే కాకుండా తెలంగాణను అభివృద్ధిలో, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాల రూపకల్పనతో తనదైన ముద్రవేసుకున్నారన్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటేనే కేసీఆర్ అనేలా ఎక్కువ కాలం



ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన నేతగా, కొత్త రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు కట్టించి రాష్ట్ర ప్రజలకు సాగునీరు, తాగు నీరు కష్టాలను తొలగించిన అపరభగీరధుడిగా పేరు గడించారన్నారు. లాంగ్ లివ్ కేసీఆర్ అంటూ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, లచ్చిరామ్, శివ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రసాద్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఉర్దూ ఘర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, జయరామ్, కుమారుడు చౌహాన్, తొగరు రాజశేఖర్, హుస్సేన్, ఖాజా, సురిబాబు, జయరాజు, నరసయ్య, టైలరన శ్రీను, వందలాది మంది మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గొత్తి కోయల గ్రామాల గిరిజనులకు ఆరోగ్యశ్రీ కార్డులు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

**తహశీల్దార్ కివినతి పత్రం అందజేసిన ఐ ఎఫ్ టి యు నాయకులు**



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని వలస గొత్తి కోయల గ్రామాల గిరిజనులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ మణుగూరు తహశీల్దార్ విరాఘవ రెడ్డికి సోమవారం ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ మణుగూరు మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామాలైన పెద్దిపల్లి, రేగుల గండి, సర్వాయి గుంపు, బుడుగుల, మల్లెతోగు, విప్పల గుంపు తదితర గ్రామాలలో అనేకమంది గొత్తి కోయలకు ఆరోగ్యశ్రీ కార్డులు లేని కారణంగా ప్రమాదాలకు గురైన సందర్భంలో లేదా అనారోగ్యం పాలైన గిరిజనులు మెరుగైన వైద్య చికిత్స పొందాలంటే చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితని ప్రభుత్వపరంగా ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే రానున్న వేసవి నేపథ్యంలో వలస గోత్తి కోయల గ్రామాలకు గిరిజన గ్రామాలకు మరియు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని. బుగ్గ ఖమ్మం తోగు, పెద్దిపల్లి, రాయన్నపేట రేగుల గండి సర్వాయి గుంపు, విప్పల గుంపు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని మనవి చేశారు. తెలంగాణకు మణిహారంగా నిలుస్తున్న బీటీపీఎస్ పక్కనే ఉన్న మండల పరిధిలోని ఆదివాసి గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం లేక చీకట్లో మగ్గుతున్నారని ప్రభుత్వం స్పందించి ఆదివాసి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు దుర్గం ప్రణయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి వసంత్ పటేల్ కుమార్తె వివాహములో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి వసంత్ పటేల్ కుమార్తె వివాహం హైదరాబాదులోని డిఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుక ఆహ్వానం అందుకున్న జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ వసంత పటేల్‌తో మాజీ జడ్పిటిసి పైడి కాసేపు ముచ్చటించారు. ఈ దిశలోనే దమ్మపేట కోర్టు ఏర్పాటుకు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు చేసిన సహాయ సహకారాలను జిల్లా జడ్జి వసంత్ పటేల్ తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు మందలపు రాజేంద్రప్రసాద్, రెహమాన్ లు గుర్తు చేసుకున్నారు. ఈ వివాహ వేడుకలో వారితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ద

# వివాహ వేడుక హాజరైన మండల ప్రముఖులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** మండల పరిధిలోని కొత్త చీపురుగూడెం గ్రామంలో కొమరం కన్నారావు నందిని వివాహ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే ఎంతో ఘనంగా జరిగిన కొమరం వారి వివాహ వేడుకలో మండల వ్యాప్తంగా ఉన్న బంధువులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసం చలపతిరావు,సుజాత,సోడియం వెంకటేష్ విజయ, పెనుబల్లి యాహున్ పూజిత, కొమరం రాజులు మంగమ్మ, మడకం వీర్రాజు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## దార నగేష్ ఆధ్వర్యంలో బీద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార నగేష్ ఆధ్వర్యంలో ఒక గుప్త దాత పెళ్లిరోజు జరుపుకున్న సందర్భంగా సోమవారం బీద కుటుంబానికి ఒక నెల నిత్య అవసర సరుకులు, టిక్కి బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పట్టణ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, కోశాధికారి నరేంద్రుల రిషి కుమార్, కొయ్యాడ నగేష్, కొయ్యాడ రాజ శేఖర్, ఉప్పల శ్రీనివాస రావు, కూర ప్రసాద్, వందనపు నాగేశ్వర రావు, గరిని మధు, గరిని చిన్నా, చల్లా శేఖర్, కొబ్బరికాయల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వేళ దొంగల హల్చల్




చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల కేంద్రంలోని భద్రాద్రి రామ జ్యూయలరీ షాపులో ఆదివారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. యాభై గ్రాముల బంగారం, మూడు కేజీల వెండి దొంగిలించారు. అర్ధరాత్రి వేళ దుకాణం షట్టర్లకు ఉన్న తాళాలు పగులగొట్టి లోపలికి వెళ్ళి సిసి కెమెరాకు సంబంధించిన వైర్లు తెంపివేసి దుకాణంలోని బంగారం,వెండి దొంగిలించి అక్కడి నుండి మరొక జ్యూయలరీ దుకాణంలో చోరీకి ప్రయత్నించగా చప్పుళ్ళకు చుట్టుపక్కల వారు మేల్కోవడంతో పారిపోయారు. చర్ల ఎస్ఐ. కేశవ్ సోమవారం ఉదయం ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా గతంలో కూడా మండల కేంద్రంలో జ్యూయలరీ దుకాణాల్లో ఇదే తరహాలో చోరీలు జరిగాయి.సిసి కెమెరాలకు చిక్కకుండా దొంగతనానికి పాల్పడే హైటెక్ దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- తెగుళ్ల వల్ల, తామర పురుగు వల్ల తీవ్రంగా నష్టపోయిన మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం చర్ల మండల పరిధిలోని మిర్చి తోటలను మండల కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు.ఇప్పటివరకు అయిన పెట్టుబడి వ్యయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మిర్చి రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని ఈ ఏడాది తొలత ఆశాజనకంగానే ఉన్న మిరప చేనులు జనవరి మొదటి వారంలో మిరప మొక్కలను తెగుళ్ళు, ఎర్ర నల్లి, తెల్ల నల్లి ఆశించడంతో రైతులు తీవ్ర నష్టాల బారిన పడనున్నారని అన్నారు. అధిక కౌలు రేట్లు, పెరిగిన పెట్టుబడి వ్యయంతో కుదేలైన మిర్చి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వారికి ప్రభుత్వం చేయూతనందించే దిశగా ఎకరానికి రూ 1లక్ష నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యాన శాఖ అధికారులను క్షేత్రస్థాయి పరిశీనకు పంపి నష్టపోయిన రైతుల జాబితాను తయారుచేసి వారందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు.క్వింటా ఎండుమిర్చికి రూ 25 వేల మద్దతు ధర లభించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా కమిటీ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలాజీ, దొడ్డి హరినాగ వర్మ, భీమగోని నవీన్, మిర్చి రైతులు కొర్స రాంబాబు,సోయం ధనమ్మ,కొర్స లక్ష్మి,కొర్స శ్రీను, కారం ముత్తయ్య,సోలం వెంకట లక్ష్మీ, రాములు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దొండపాటి చొరవతో బాధితుడికి సిఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు

### బాధితుడికి చెక్కును అందించిన కాంగ్రెస్ నాయకులు



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) చొరవతో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన సిహెచ్ లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందింది. 2023లో జరిగిన ఓ ప్రమాదంలో లక్ష్మి తన కుడి కాలును కోల్పోయింది.ఆమె కోలుకున్న అనంతరం వాసు మిత్రుడు శ్రీకాంత్ ముదిరాజ్ ను సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావును వారి కార్యాలయంలో సంప్రదించిన వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న సిఎంఆర్ఎఫ్ అప్లికేషన్ ను ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యాలయానికి పంపించారు. వెనువెంటనే బాధితుడికి రూ 60వేల సిఎంఆర్ఎఫ్ చెక్ మంజూరు అయింది. పార్టీ లకు అతీతంగా ప్రజాపాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు చేరాలన్న లక్ష్యంతో ఉందని తెలపడానికి ఇదే నిదర్శనం అని వాసు అన్నారు.బాధితుడు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయినప్పటికి పెండింగ్‌లో ఉన్న ఫైల్‌ను సహృదయంతో చెక్ ను మంజూరు చేయించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా వ్యతిరేఖ కేంద్ర బడ్జెట్నీను రసిస్తూ వామపక్షాల నిరసన

### ఈ నెల 19 నిరసన కార్యక్రమం

### వామపక్షాల జిల్లా ఉమ్మడి సమావేశంలో నిర్ణయం




కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 19న నిరసన కార్యక్రమం చేయనున్నట్లు పార్టీల జిల్లా నాయకులు వెల్లడించారు. సోమవారం వామపక్షాల జిల్లా సమావేశం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదరి మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ పేదలపై బారాలు మోపే బడ్జెట్ గా ఉందని బడ్జెట్ని సవరించి కార్పొరేట్లపై నాలుగు శాతం పన్నులు విధించి ప్రజల సంక్షేమ పథకాల కోసం అధికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ప్రత్యామ్నాయ బడ్జెట్ను రూపొందిస్తూ కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని ప్రత్యామ్నాయ బడ్జెట్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చా యన్నారు. అందులో భాగంగా ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ(యంఎల్) మాస్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్కే సాబీర్ పాషా,గౌని నాగేశ్వరరావు నాయకులు అన్నవరపు కనకయ్య అన్నవరపు సత్యనారాయణ జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీను, మాచర్ల శ్రీను జె. సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ అధ్యక్ష కార్యదర్శులుగా మధుసూదన్ రెడ్డి, షేక్ యాకుబ్ షావలి

### 19 మందితో నూతన కమిటీ ఎన్నిక



కొత్తగూడెంసింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) - ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ఉర్దూఘర్ లో జరిగింది. ఈ మహాసభలో 19 మందితో కమిటీనీ ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నదని జిల్లా కార్యదర్శి, షేక్ యాకుబ్ షావలి తెలిపారు. అధ్యక్షులుగా ఆర్ మధుసూదన్ రెడ్డి, మణుగూరు, ఉపాధ్యక్షులుగా, గోనెల రమేష్, పాల్వంచ, వై, గోపాలరావు జూలూరుపాడు, ప్రధాన కార్యదర్శిగా, షేక్ యాకుబ్ షావలి ఇల్లందు, సహాయ కార్యదర్శులుగా, నూప భాస్కర్, ములకలపల్లి,పెద్ద బోయిన,సతీష్, కొత్తగూడెం. కోశాధికారిగా పాయం వెంకన్న ఇల్లందు, 12, మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారని వారు అన్నారు. కార్మికుల వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, బొగ్గు గనుల వేలం పాటను రద్దుచేసి, బొగ్గుగనులను సింగరేణికే అప్పజెప్పాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణను రద్దుచేసి, ప్రభుత్వం ఆధీనంలోనే కొనసాగించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక జిల్లా, ఈ జిల్లాలో సింగరేణి, కేటిపిఎస్, బిటిపిఎస్, బిపిఎల్, నవభారత్, హెవీ వాటర్ ప్లాంట్ తదితర సంస్థల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు వేతనాన్ని ఇవ్వాలని ఈ మహాసభల పలు తీర్మానాలు చేశారు. మహాసభ విజయవంతంకోసం కృషి చేసిన, సహకారం ప్రచారం, చేసిన వారందరికీ పేరుపేరునా మిత్రులందరికీ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.

## జాతి ప్రజల జాగృతం చేసిన జననేత కేసీఆర్- బండారి




కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)- తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతి పిత కేసీఆర్ 71వ పుట్టినరోజు వేడుకలు 35 వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొని కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం బండారి మాట్లాడుతూ దశాబ్దాల కలను సకారం చేసిన జాతి పిత కేసిఆర్ అని తెలిపారు. 58 ఏళ్ల వలస పాలన సంకెళ్ల నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన తెలంగాణ జాతిపితకేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రదాత బంగారు తెలంగాణ నిర్మాత కెసిఆర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజు, అగస్టీన్, జానీ ,కాలి,పటాన్ ,తిరుపతి,నరసింహ, కుమార్, మోహన్ ,మనోజ్ పాశి శంకర్, నవీన్, ప్రవీణ్, నవీన్తదితరులు పాల్గొన్నారు.

# కులగణన రీ సర్వే నిర్వహించాలి

**-మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి.**

ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ను రీ సర్వే చేయాలని అసంఘం రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడు తూ... ప్రభుత్వంమున్నూరుకాపు జనాభా ను తక్కువ శాతంగా చూపిం చడం పట్ల మున్నూరుకాపు జనాభా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అసహనం వ్యక్తం చేశారు.42 శాతంగా ఉన్నమున్నారుకాపు జనాభాను మూడున్నర శాతంగా చూపంచడం తో మాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కుల జనాభా ను తక్కువగా చూపించడంతో మాకు రాజకీయంగా,విద్య, రిజర్వేషన్ పరంగా వచ్చే సంక్షేమ ఫలాలు మాకు దూరం కానున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమేజికులగణన సరే



ను రీ సర్వే చేయించి మున్నూరుకాపు జనాభాకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తిచేశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి మా ఆత్మగౌరవాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్ష్మయ్య,సీనియర్ నాయకులు గూడపనేని నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంకు పేరు ప్రఖ్యాతులు తీసుకురండి.

**-టీజీ రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మెన్ రాయల, డాక్టర్ కాట్రగడ్డ యమున, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల, చోటే బాబా.**

**-క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటుతూ...ఇన్స్యూర్ కాకుండా జాగ్రత్తగా ఆడండి..:::**

**ప్రముఖ పల్మానాలాజీ విభాగ వైద్యురాలు Dr. కాట్రగడ్డ యమున**

**- ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన నిర్వాహకులు మహమ్మద్, మతీన్.**







ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్

విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ప్రముఖ పల్మనాలజీ వైద్యురాలు డాక్టర్ కాట్రగడ్డ యమున, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర నాయకులు చోటేబాబా లు అన్నారు.. సోమవారం ఖమ్మం నగరంలోని సర్ధార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ గాంధీ మెమోరియల్ ట్రోఫీ 17 వ క్రికెట్ టోర్నమెంట్ ను ఉదయం ఆమె ఇల్లందు వర్సెస్ నేలకొండపల్లి జట్ల మ్యాచ్ ను ఆమె ప్రారంభించగా.. మధ్యాహ్నం మ్యాచ్ పెనుబల్లి వర్సెస్ సత్తుపల్లి జట్ల మ్యాచ్ ను చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ చోటేబాబాలు ప్రారంభించారు. తొలుత డాక్టర్ యమునకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్ సీనియర్ క్రీడాకారిణి అంజలిలు, జూనియర్ అసిస్టెంట్ నాగమణి, DSA మహిళా సిబ్బంది, సెట్ కం విభాగ మహిళా సిబ్బంది పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. క్రీడాకారులను ఉద్దేశించి చైర్మెన్ రాయల,డాక్టర్ కాట్రగడ్డ యమున, తమ సందేశంతో క్రీడాకారుల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు.గెలుపొందిన విజేతలకు రూలింగ్ ట్రోఫీని బాబురావు జ్ఞాపకార్ధంగా బహుమతులు అందజేయ బడుతుందని అన్నారు.. ప్రతి క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని చాటుతూనే జాగ్రత్తలు పాటిస్తూ.. గాయాలు పాలు కాకుండా ఆడుతూ... తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకోవాలని ఆమె కోరారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులు క్రికెట్ విభాగంలో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తూ ఖమ్మంకు పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని డాక్టర్ వారు ఆకాంక్షించారు. తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్నమెంట్ కు నిరా వ్యహకులు మహమ్మద్ మతీన్, ను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గంగాధర్ , పార్ధు, శ్రీనివా సరావు, ఇమ్రాన్, వెంకటేష్ ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు. .క్రీడా జట్ల వివరాలు..ఇల్లందు పై నేలకొండపల్లి గెలుపు..టాస్ గెలిచిన ఇల్ల ందు టీమ్ మొదట బ్యాటింగ్ చేసి 14.5 ఓవర్లలో 76 పరుగులు చేసి అలౌట్ అయ్యారు. బ్యాట్స్మన్ విజయ్ కుమార్ 29 బంతుల్లో 21 కొట్టారు.Nkp క్లబ్ 11 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 80 పలుగులు సాధించి. విజయాన్ని సాధించారు. బ్యాట్స్మన్ చంద్రకాంత్ 35 పరుగులు చేసి బెస్ట్ బ్యాట్స్ మెన్ గా నిలిచారు. 2.5 ఓవర్లలో 10 పరుగులు ఇచ్చి 5 వికెట్లు తీసిన తిలక్ కిషోర్ బెస్ట్ బౌలర్ గా నిలిచారు.Vm బంజర పై సత్తుపల్లి గెలుపు.టాస్ గెలిచిన vm బంజర టీమ్ బ్యాటింగ్ తీసుకొని 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 94 పరుగులు చేశారు. తరువాత బ్యాటింగ్ కు వచ్చిన సత్తుపల్లి టీమ్ 13.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించారు.

## బహిరంగ సభ జయప్రదానికి ఎన్డీ ప్రచారం

కారేపల్లి : సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఈనెల 20న హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభ జయప్రదం చేయాలని సోమవారం కారేపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఎన్డీ మండల కార్యదర్శి వై.ప్రకాశ్ పేరుపల్లి ప్రాంతంలో మిర్చి తోటల వద్దకు వెళ్ళి కూలీలతో ప్రభుత్వ పథకాల అమలు పోరాటాలకు సన్నద్ధం కావాలని కోరారు. బూర్జువా పార్టీలు అధికారం కోసం ప్రజలను మభ్యపుచ్చటానికి ఎన్నికల హామీలు ఇవ్వటం తర్వాత మాటమార్చటం అలవాటుగా మారిందని విమర్శించారు.

హామీల అమలుకు ప్రజలు పట్టుపట్టు పోరాటాలు చేయాలని కోరారు. 20వ తేదిన హైదరాబాద్‌లో జరుగు బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్డీ నాయకులు కంచర్ల శ్రీనివాసరెడ్డి, అలెం చంద్రయ్య, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## ఛిమ్మపూడి గ్రామంలో ఘనంగా కెసిఆర్ జన్మ దిన వేడుకలు



రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్

ఫిబ్రవరి 17 రఘునాధపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో కెసిఆర్ జన్మ దినాన్ని పురస్కరించుకుని గ్రామంలో భారీ కేకు ను కట్ చేసి పెద్ద నినాదాలతో అభిమానులు కెసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలపటం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా వ్యవహరిస్తూ పథకాలను పక్కనపెట్టి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్న ప్రభుత్వానికి ప్రజల తగిన గుణపాఠం చెప్పటానికి సిద్దంగా ఉన్నారు అని తెలియచేసినారు గ్రామ సెంటర్ నందు బి.ఆర్.ఎస్ శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు ఇంకా ఈ కార్యక్రమంలో మండల మాజీ రైతు కన్వినర్ దొంతూ సత్యనారాయణ, గొర్రె శ్రీనివాస్, గంగిరెడ్డి విజయ్, గాదె వెంకటరెడ్డి, మాజీ వార్డు మెంబర్లు గుండ్ల ముత్తయ్య, కాళంగి వీరబాబు, మద్దుల నాగేశ్వరావు, పోతురాజు రమేష్, కంపసాటి వేణు, దొంతు భాగ్యమ్మ, రాచర్ల రామూర్తి, గ్రామ శాఖ అద్యక్షులు షేక్ జానిమియా గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తలు యువత పాల్గొనటం జరిగినది

## కెసిఆర్ పుట్టిన రోజు సందర్భముగా మొక్కలు నాటిన యువజన నాయకులు మాటేటి కిరణ్ కుమార్



ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ జాతిపిత తొలి ముఖ్యమంత్రివర్యులు , తెలంగాణ రాష్ట్ర సాధకుడు , బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రం , దేశం పచ్చగా ఉండాలని సంకల్పంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేస్తున్న వృక్షార్చ లో బాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశానుసారం మూడు మొక్కలను నాటినా బిఆర్ఎస్ ఖమ్మం పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ కుమార్ . ఈ సందర్భముగా వారు మాట్లాడుతు కేసీఆర్ నిండు నూరేళ్లు , ఆయురారోగ్యాలతో ఉండాలనీ ఆలాగే తిరిగి అధికారంలోకి వచ్చి గాడి తప్పిన తెలంగాణ ని గాడిలో పెట్టాలని కోరారు . ఈ కార్యక్రమములో గండికోట ఉపేందర్ , దర్నా నవీన్ , ఎస్ కె నజీర్ పాల్గోన్నారు .

## మాజీ కార్పొరేటర్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్

17వ డివిజన్ శ్రీనివాస్ నగర్ పెట్రోల్ బంక్ పక్క సందులో మాజీ కార్పొరేటర్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుడు పాలడుగు పాపారావు ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శు భాకాంక్షలు తెలిపారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . మరల తిరిగి మాజీ సీఎం కేసీఆర్ అధికారంలోకి రావాలని అప్పుడే బడుగు బలహీన వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వడ్డేల్లి లెనిన్ చౌదరి , దేశ బోయిన తిరుపతయ్య , ఎస్కే మస్తాన్ , వడ్డేల్లి వెంకటనారాయణ , ఎస్సీ సెల్ నారమళ్ళ వెంకన్న , కుమ్మరి వెంకటేశ్వర్లు , పల్లి ఉపేందర్ , తెలంగాణ ఉద్యమకారుడు నెమలికొండ వంశీ , ఎర్రబోయిన లక్ష్మయ్య , ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు .

సూర్య
www.suryaa.com
మంగళవారం 18 ఫిబ్రవరి 2025

## పీఆర్ ఏఈ నవదంపతులను ఆశీర్వాదించిన కాంగ్రెస్ నాయకులు..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...
కూసుమంచి మండలం పంచాయతీ రాజ్ శాఖ ఏఈ గా పనిచేస్తున్న రైయిన్ హార్డ్ బొంకే-ప్రణతి వివాహ మహోత్సవానికి కూసుమంచి మండలం కాంగ్రెస్ నాయకులు హాజరై నవదంపతులను ఆశీర్వాదించారు. కొత్తగూడెం పట్టణంలోని ఓ పంక్షన్ హాల్లో వివాహం జరగ్గా, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవదంపతులను ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య,పోటు లెనిన్, చిలకబత్తిని రామారావు, మంకెన రామకృష్ణ, మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**-మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కూసుమంచి లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.**



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...
తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దిన వేడుకలను కూసు మంచి లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కే సీఆర్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మండల మాజీ టిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాష మాట్లాడుతూ.. రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
మండల కేంద్రమైన బోనకల్ లో విద్యుత్తు లోవోల్టేజ్ సమస్యను అధిగమించేందుకుగాను విద్యుత్ శాఖ అధికారులు ఆర్వో బ్రిడ్జి సర్వీస్ రోడ్డు ప్రక్కన సోమవారం మరో కొత్త 100 కెవి విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. గతంలో లోవోల్టేజ్ విద్యుత్తు సమస్య వల్ల సరఫరాలో అంతరాయం కలుగుతుండడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పరిష్కార మార్గం చూపే విధంగా ఆ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.

కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాసరావు ఏడిఈ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ అధికారి మనోహర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శేషగిరి రావు లైన్ ఇన్స్పెక్టర్ అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, లైన్ మెన్ ఎండి జమీర్, మండల కాంగ్రెస్ నాయకుడు బండి వెంకటేశ్వర్లు, బొబ్బిళ్ల నరసింహారావు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ సూర్యుడు కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన - మాజీ ఎంపీ నామ

**-తెలంగాణ దశ, దిశను ప్రపంచానికి చాటిన దార్శనికుడు కేసీఆర్ - మాజీ ఎంపీ నామ**

**-స్వ రాష్ట్ర కలను సాకారం చేసి..అభివృద్ధిలో దేశానికి తెలంగాణ ను ఆదర్శంగా చూపిన ధీశాలి కేసీఆర్ - మాజీ ఎంపీ నామ**



ఖమ్మం (సూర్య బ్యూరో):
70 ఏండ్ల తెలంగాణ స్వ రాష్ట్ర కలను నిజం చేసి, సాదించుకున్న తెలంగాణను యావత్ దేశానికి అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపి మరే రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన తెలంగాణ రాష్ట్ర విధాత కెసిఆర్ కు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సారధి, స్వరాష్ట్ర సాధకుడు, అభివృద్ధి కాముకుడు, బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినం సందర్భంగా మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం సాగించిన ఉద్యమంలో కేసీఆర్ గారు చూపిన పట్టుదల, సమర్ధ నాయకత్వం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని, ఆయన పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో విశేష అభివృద్ధిని సాధించిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు రైతు బంధు, రైతు భీమా, రైతు వేదికల నిర్మాణం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్ట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆసరా పెన్షన్లు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరిత హారం, ప్రభుత్వ దవాఖానల ఆధునీకరణ, కంటి వెలుగు వంటి అనేక పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి కొనసాగిందన్నారు. వందేళ్లలో జరగాల్సిన అభివృద్ధిని కేవలం పది ఏండ్లల్లో చేసి చూపించిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ పుట్టిన రోజు శుభ సందర్భంలో ఆయనకు ఆయురారోగ్యాలతో, ఆనందంతో పాటు మునుముందు మరిన్ని విజయాలతో సాగాలని ఆకాంక్షిస్తున్నా అని నామ తెలిపారు.

## లంబాడీల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్....

**-కూసుమంచిలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి....**





కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....
లంబాడీలకు కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని సంబంధం ఉందని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో నిర్వహించిన సేవా లాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంబాడీల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. లంబాడీల జీవితాలలో మార్పు తీసుకురావడానికి నిరంతరం కృషి చేసిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని అన్నారు. అహింసా మార్గాన్ని ఎంచుకొని ఆయన చేసిన బోధనలు నేటికీ అనుసరణీయమన్నారు సేవాలాల్ మహారాజ్ చూపిన మద్యపానం నిషేధం ధూమపానం నిషేధం సూక్తులు నేటికీ ఆదర్శం ఏమన్నారు. సేవాలాల్ మహారాజు గుడి నిర్మించేందుకు అలాగే సేవాలాల్ కమ్యూనిటీ హాల్ నిర్మించడానికి ప్రభుత్వం కోటిన్నర రూపాయలు నిధులు మంజూరు చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ నిధులతో ప్రభుత్వం అధికారిక భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. వచ్చే జయంతి నాటికి గుడి నిర్మాణం పూర్తి కావాలని అందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాడు దేశంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకే దక్కుతుందని అన్నారు. అందువల్లే ఇందిరాగాంధీ రూపాన్ని బంజారా లు గుండెల్లో దాచుకుంటారని తెలిపారు. బంజారాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పాటుపడుతుందని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని గుర్తు చేశారు. పాలేరు నియోజకవర్గం లో లంబాడీల నిబద్ధత తనకు తెలుసని అన్నారు. తన గెలుపులో లంబాడీల పాత్ర అమోఘం అన్నారు. కనీవిని ఎరుగని రీతిలో మెజార్టీ సాధించి పెట్టిన లంబాడా ప్రజల ను ఎప్పటికీ మర్చిపోనున్నారు. ఈ సందర్భంగా బంజారా కళాకారులు అలరించిన ఆటపాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బంజారా నాయకులు, ధరావత్ రామ్మూర్తి నాయక్, బానోత్ శ్రీనివాస్ నాయక్, మంగీలాల్ నాయక్, ధరావత్ నరేష్ నాయక్, రవి నాయక్, సురేష్ నాయక్, బద్రు నాయక్, బాసు నాయక్, రామకోటి నాయక్, రమేష్ నాయక్, వినోద నేలకొండపల్లి, తిరుమలాయ పాలెం, ఖమ్మం రూరల్, కూసుమంచి మండల బంజారా ప్రజలు పాల్గొన్నారు.

## 21న హమాలీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**- పోస్టర్ ఆవిష్కరణ: టి యు సి ఐ**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
ఈనెల 21న ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సత్తుపల్లి సివిల్ సప్లై కార్మికులతో ప్రచారం చేసి పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 3 లక్షల పైగా వివిధ రంగాలలో హమాలీ అండ్ మిల్ కార్మికులు ఎగుమతి దిగుమతులు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న పాలకులు నేటికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం వల్ల పాలకుల నిర్లక్ష్యం అర్థం అవుతుందని ,కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడికి గురవుతున్నారని, అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యలపై ఆధారపడి ఉన్నాయని, పని భద్రత హక్కులు లేకపోవడం వల్ల చాలా దయానియమైన స్థితిలో కార్మికుల జీవిస్తున్నారని వారు అన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చట్టబద్ధహక్కులు కల్పించాలని అనేక పోరాటాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇచ్చిన గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారులకు దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారాల్లోకి వస్తే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు ఇవ్వటం జరిగిందని అంతేకాకుండా హమాలీ అండ్ మిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కనీస వేతనాలు నేటి ధరలకు అనుగుణంగా కనీస వేతన జీవాలను సవరిస్తామని అనేక సభలలో ప్రస్తావించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సరం కాలం అధికారం పూర్తవుతున్న నేటికీ హమాలీలను పట్టించుకునే పరిస్థితి లేదని వారు అన్నారు. హమాలీల హక్కుల కోసం, హమాలి అండ్ మిల్ వర్కర్స్ సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 21న ఖమ్మంలో జరుగు రాష్ట్ర మహాసభకు హమాలీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో హమాలీలు బిచ్చాలు కృష్ణ రమేష్ వెంకటేశ్వరరావు అత్తవాలి రాజు వీరయ్య రాంబాబు పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయామే గానీ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ మీద ఉన్న అభిమానాన్ని వీడలేదు

## పల్లెలో అంగరంగ వైభవంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి 17 :**

తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అదేశాల మేరకు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సండ్ర వెంకటవీరయ్య పిలుపు మేరకు మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ కోరిక మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బారత రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామం ఎస్సీ కాలనీ (మాలపల్లి) పోచవరం సొసైటీ చైర్మన్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నర్వనేని పెద్ద అంజయ్య ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం నర్వనేని మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయించి 70 సంవత్సరాల కలను నిజం చేసిన మహానేత కే సీ ఆర్ అని వారు తెలిపారు గత 10 ఏండ్ల కేసీఆర్ సుపరిపాలనలో తెలంగాణా రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది రాష్ట్ర నలుమూలలు బంగారం అయిందని, రాష్ట్ర ఏర్పాటుకు ముందుగా అందరూ కూడా దండుగా అనుకున్న వ్యవసాయ రంగాన్ని పండుగ అని ఆచరణలో నిరూపించిన మాహా నేత కేసీఆర్ అని అన్నారు అందులో బాగంగా గోదావరి జలాలు వృధాగా సముద్రం పాలవకుండా బహూత్తరమైన కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని తన సొంత శక్తి తో స్వయంగా చేపట్టి రికార్డు స్థాయిలో పూర్తి చేసి తెలంగాణాను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఏకైక వ్యక్తి కేసీఅర్ అని ఇది ఒక్కటే కాదు సుమ ౧–????? ఇటువంటివి చెప్పుకొంటూ పోతే అభివృద్ధి పనులు కోకొల్లలు అని చెప్పక తప్పదు రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో తన దైన శైలిలో గురుకులాలను నెలకొల్పి అన్ని వర్గాల వారికి ఇంగ్లీష్ మీడి యంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్య తో పాటు పౌష్టికాహారాన్ని అందించారని వారు తెలిపారు ఇప్పటి కే రాష్ట్ర మంతటా ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నదని రాబోవు రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ కే ప్రజలు పగ్గాలు అప్పజెప్పడం ఖాయమని రామారావు ఈ సందర్భంగా జోస్యం చెప్పారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో





ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికే తుగ్గలో తొక్కారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులపై ఎటువంటి అక్రమ కేసులు బనాయించినా కూడా ఎటువంటి భయాందోళనకు గురి కామని కావద్దని కూడా ఆయన మీడి యా ముఖంగా తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయామే గానీ రాష్ట్ర ప్రజల్లో బి ఆర్ ఎస్ పార్టీ పై ఉన్న అభిమానం పోలేదని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ మోదుగు సుబ్బారావు మాజీ ఎంపీటీసీ మహిళా సభ్యురాలు మర్శకట్ల మేరమ్మ పెద్ద దర్గయ్య నాయకులు నర్వనేని కృష్ణార్జురావు నర్వనేని సత్యనారాయణ కందిమల్ల సామేలు వినుకొండ కోటేశ్వరరావు వినుకొండ రాంబాబు వినుకొండ దేవసహాయం కందిమల్ల సుదర్శన్ కందిమల్ల ప్రకాశం కందిమల్ల బాలరాజు కందిమల్ల విజయభాస్కర్ జెర్రిపోతుల వెంకటి కంచర్ల వెంకటేశ్వర్లు వినుకొండ సుందర్రావు కందిమల్ల పుల్లారావు కందిమల్ల రాహుల్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లు ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి ఏఐటీయుసి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 17 ఖమ్మం నగరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ అంగన్ వాడి టీచర్లను ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %ద% హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటియుసి) రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సిహెచ్. సీతామహాలక్ష్మి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గిరిప్రసాద్ భవన్ లో జరిగిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %ద% హెల్పర్స్ యూనియన్ 4 వ ఖమ్మం జిల్లా మహాసభ లో వారు హాజరై మాట్లాడుతూ దేశంలో 50 సంవత్సరాల పాటు దిగ్విజయంగా ఐసిడిఎస్ స్కీము నడవడానికి ప్రధానమైన కారణం క్రింది స్థాయిలో పనిచేస్తున్న అంగన్ వాడి టీచర్లు, ఆయాలేనన్నారు. 50 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని స్వర్ణ ఉత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలోనైనా అంగన్వాడీ టీచర్లు ఆయాలు వెట్టి చాకిరీ విముక్తి కలిగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల ముందు అప్పటి కాంగ్రెస్ పెద్దలు అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్ వాడీలకు 18000 వేతనం పెంచుతామని హామీ ఇచ్చారని , అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు దానిపై ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చిన ప్రభుత్వం తన హామీని విస్మరించి సగం వేతనం మాత్రమే చెల్లించడమేమిటని వారు ప్రశ్నించారు. తక్షణమే మినీ టీచర్ల వేతన బకాయిలు చెల్లించాలని రిటైర్డ్ అయిన వారికి ప్రభుత్వం చెల్లిస్తాం అని చెప్పిన టీచర్ కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలును




చెల్లించాలని లేనిపక్షంలో తీవ్ర పోరాటాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఆయా పోస్టులు ఖాళీలు నింపకపోవడం వలన ఐసిడిఎస్ పనికి ఆటంకం ఏర్పడుతుందని టీచర్ల పై భారం పడి ఐసిడిఎస్ లక్ష్యం కుంటుపడుతుందన్నారు. ఒకపక్క ప్రభుత్వమిచ్చిన ఫోన్లు పనిచేయక యాప్ లు ఓపెన్ చేయటానికి నెట్వర్క్ లేక అనేక ఇబ్బందులు పడుతుంటే రకరకాల యాప్లతో అంగన్వాడీ టీచర్లకు పని భారం మోపుతున్నారని తక్షణమే యాప్ లన్ని మెర్జ్ చేసి పోషణ్ ట్రాకర్ యాప్ మాత్రమే ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న అంగన్ వాడి టీచర్లకు గ్రేడ్ 2 సూపర్వైజర్ గా ప్రమోషన్లు ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చిన్నపిల్లల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అంగనవాడి టీచర్లకు బిఎల్ వో డ్యూటీలు ఇతర సర్వేల అదనపు పనులు రద్దు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలుగా ఝాన్సీ రాణి, ఉపాధ్యక్షులు ఆదిలక్ష్మి, హెచ్ కమల, సుజాత, ప్రధాన కార్యదర్శిగా ఎస్ కే హస్నాభి సహాయ కార్యదర్శులు శివకుమారి, సునీత, ఎం లక్ష్మి లతోపాటు మరో 25 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదినం వేడుక...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల.చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకను బీ అర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు .కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా మండలంలోని చిన్నగోపతి ,అమ్మపాలెం,మాజీజడ్పీటీసీ పోట్ల. కవిత, జిల్లా నాయకులు పోట్ల.శ్రీను నేతృత్వంలో తీగలబంజర్ గ్రామాలతో పాటు పలు గ్రామాలోలలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఒకరికొకరు మిఠాయిలు తినిపిస్తూ జై కేసీఆర్ జై జై కేసీఆర్ అంటూ సంబురాలు చేసారు.కేసీఆర్ జన్మదినం వేడుక సందర్భంగా కొంత మంది మండల నాయకులు ఆలయాల వద్ద కేసీఆర్ పేరున ప్రత్యేక పూజలు చేసి నిండా నూరేళ్ళు చల్లగా చూడాలని కోరారు.వేడుక కార్యక్రమంలో మండల నాయకులు,రైతు భరోసా మాజీ మండల కన్వీనర్ కిలారు.మాధవరావు, కిలారి. కిరణ్,పాములు. వేంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ పొట్లపల్లి.జీడయ్య, ఖాదర్,బాల .ప్రసాద్,మాజీ సర్పంచ్ లాల్ సింగ్,చిలుకూరి.నాగేంద్రమ్మ,గోపాల్ రావు,కృష్ణ,కిషోర్,నాగేశ్వరావు ,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యా సంస్థలకు ఛాత్రలయ పురస్కారం

## (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్)

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



విద్యారంగంలో చేస్తున్న కృషికి గర్వ కారణంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు త్రివేణి విద్యా సంస్థకు ఛాత్రల య పురస్కార్ (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్) అవార్డును అందించారు. లలిత కళా తోరణం, హైదరాబాద్ లో నిన్న హట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో గౌరవ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావు గారు మరియు సినీన టులు శ్రీ రావు రమేష్ గారి చేతుల మీదుగా ఈ అవార్డు ను విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు స్వీకరించారు. ఇదే కార్యక్రమంలో సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్ష లో ఖమ్మం త్రివేణి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న లోచన్ డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ మరియు 10వ తరగతి చదువుతున్న జోషిక డిస్ట్రిక్ట్ రెండవ ర్యాంక్ సాధించి బహుమతులను స్వీకరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ త్రివేణి కీర్తి ప్రతిష్టలను నలు దిక్కులా వ్యాపించేలా చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ గారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పువ్వాడ నగర్ గ్రామంలో ప్రభుత్వ

# పాఠశాల ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశం

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 17 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కేంద్రంలోని పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటుకు ముందడుగు పడింది. పువ్వాడనగర్ లో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు ఆలస్యం పై జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ ను గ్రామం తరుపున కలిసి వారికి వినతిపత్రం అందించగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను పిలిచి గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూం సముదాయంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు పనులు వెంటనే ప్రారంభించాలని అందుకు సరిపడా 5 లక్షల రూపాయలను పాఠశాలలో అవసరాల నిమిత్తం వినియోగించాలని సంబంధిత విద్యాశాఖా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, షేక్ రఫీ, సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.